ప్రజాశక్తి
ఆదివారం 29 సెప్టెంబర్ 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



మాట్లాడుతున్న ఎస్‌టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్

గిరిజనుల

జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా కృషి

అధికారులకు జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ ఆదేశం

8లో



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

సొంతింటి కలను నెరవేర్చుకోండి..

కలెక్టర్ వెంకటమురళి

5లో

ఇసుక అక్రమార్కులపై చర్యలేవీ?

- జరిమానా, నోటీసులతో సరి
- రూ.15 కోట్లు జరిమానా వేసినా.. వసూళ్లు శూన్యం



టైరు బండ్లపై ఇసుక తరలిస్తున్న వారిని అడ్డుకుంటున్న రెవెన్యూ అధికారులు (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'జిల్లాలో ఏ ప్రాంతంలో అయినా అక్రమంగా ఇసుక, బుసక తవ్వకాలు జరిపితే అక్రమ రవాణా దారులపై చర్యలు తీసుకుంటున్నాం.. జిల్లాలో ఇసుక అక్రమార్కులపై రూ15 కోట్ల జరిమానాలు విధిస్తూ డిమాండ్ నోటీసులు ఇచ్చాం..' అని జిల్లా అధికారులు చెప్పడం తప్ప అక్రమార్కుల నుంచి జరిమానా మొత్తాలు వసూలు చేసిన దాఖలాలు లేవు. దీంతో అక్రమార్కులు రాత్రి సమయాల్లో యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. జిల్లాలోని సముద్రతీర ప్రాంతం అంతటా విస్తారంగా ఇసుక లభిస్తోంది. గడిచిన దశాబ్దాల కాలంగా ప్రభుత్వ భూముల్లో ఉన్న ఇసుకను అక్రమ మార్గాల్లో తరలించారు. పెద్దపెద్ద ఇసుకగుట్టలు మాయమై వాటి స్థానంలో రొయ్యల చెరువులు వచ్చాయి. ఇప్పుడు స్ట్రయిట్ కట్ కట్టలు, కాలువ, చెరువు కట్టలను యథేచ్ఛగా కొట్టేస్తున్నారు. ఇసుక తరలింపుల గురించి అధికారుల దృష్టికి వచ్చినప్పుడల్లా వారు రావడం ఎంతమేర ఇసుక, బుసక తరలించారో తెలుసుకోవడం, ఇసుక అక్రమార్కులను గుర్తించి జరిమానాలు వేస్తూ నోటీసులు ఇవ్వడం చేస్తున్నారు తప్ప వారి నుంచి జరిమానాలో కొద్ది మొత్తం కూడా వసూలు చేసిన దాఖలాలు లేవు. జిల్లాలో సుమారు రూ.15 కోట్లకు పైగా ఇసుక అక్రమార్కులపై జరిమాలు వేయడం జరిగింది. ఇలా అక్రమాలకు పాల్పడుతున్న వారు అందరూ అధికార పార్టీకి చెందిన వారే కావడంతో చర్యలు శూన్యంగా ఉంటున్నాయి. ఈ నెలంతా జిల్లాలోని అధికార యంత్రాంగం వరద సహాయ చర్యల్లో నిమగ్నమై ఉన్న నేపథ్యంలో ఇసుక అక్రమార్కులు ఇదే అదనుగా భావించి ఇసుక అక్రమ రవాణాకు పూనుకున్నారు.

జిల్లా పరిధిలో ఎక్కడా కూడా అధికారికంగా ఇసుక లభించడం లేదు. ఇసుక కోసం గుంటూరు జిల్లా లోని కృష్ణా పరివాహక ప్రాంతాల్లోని రీచ్‌ల వద్దకు వెళ్ళి తెచ్చుకోవాల్సి ఉంది. ఈ కారణంగా ఇసుకకు బాగా డిమాండ్ ఏర్పడింది. దీన్ని సొమ్ము చేసుకునేందుకు గ్రామాల్లో ఉన్న అధికారపార్టీ నేతలు రంగంలోకి దిగారు. రాత్రి సమయంలో ట్రాక్టర్లు వాటితో పాటు ఒక జెసిబిని తీసుకెళ్లి తెల్లారేవరకు ఇసుకను తరలిస్తున్నారు. జిల్లాలో 2లో

జాషువా పోరాటం స్ఫూర్తిదాయకం

నివాళులర్పించిన కలెక్టర్, ఎస్‌పి

5లో

హృదయ శ్రేయస్సుతోనే దీర్ఘాయుష్షు

ఎస్‌పి దామోదర్

8లో

డివైఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో

నేడు మోడల్ 'టెట్' పరీక్ష

8లో





ఇసుక అక్రమార్కులపై చర్యలేవీ.?

(మొదటిపేజీ తరువాయి)

సముద్రతీర ప్రాంతంలో ఉన్న అటవీశాఖకు చెందిన భూములు, స్ట్రయిట్‌కట్టలు, అసైన్డ్ భూముల్లో అక్రమ ఇసుక తవ్వకాలు చేస్తున్నారు.

ఇటీవల ప్రకాశం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత అవసరాల కోసం ప్రజలు స్థానికంగా ఉన్న రీచ్‌ల నుంచి ఇసుకను టైరుబండ్లు, ట్రాక్టర్ల ద్వారా ఉచితంగా తీసుకెళ్లవచ్చని ప్రకటించారు. దీన్ని అవకాశంగా తీసుకున్న కొందరు అక్రమార్కులు టైరుబండ్లు, ట్రాక్టర్లను మూకుమ్మడిగా మాట్లాడుకొని ఇసుకను తరలించే ప్రయత్నాలు చేసి అమ్మకాలకు పాల్పడుతున్నారు. ఏ ఇసుక బండి సొంతమో, అక్రమమో తెలియని పరిస్థితి నెలకొంది. గతంలో అక్టోబర్ 15 నుంచి జిల్లాలోని ఐదు ఇసుక రీచ్‌లు ప్రారంభిస్తామని చెప్పారు. ఇసుక లభ్యత ఆధారంగా జిల్లాలోని ఆరు నియోజకవర్గ కేంద్రాల్లో ఇసుక స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసి ఇసుక స్థానికంగా లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని గాజుల్లంక, జువ్వలపాలెం రీచ్‌ల నుంచి ఇసుక లభించే అవకాశం ఉంది. ఈ రెండు చోట్ల లక్షా 50 మెట్రిక్ టన్నుల ఇసుక లభిస్తుందని చెప్పారు. కృష్ణా నదిలో నీటిప్రవాహ ఉధృతి తగ్గాక అనుమతులు తీసుకొని ఇసుక రీచ్‌లను ప్రారంభిస్తామన్నారు. అప్పటివరకు గుంటూరు జిల్లాలోని కొల్లిపర, మున్నంగి, గుండె మెడ, తల్లాయపాలెం, లింగాయపాలెం రేవుల నుంచి ఇసుక లభ్యమవుతుంది, ఇసుక కావలసినవారు ఆ ప్రాంతాలకు వెళ్లి నియమనిబంధనల మేరకు తెచ్చుకోవచ్చునని, ఎవరైనా ఎక్కడి నుంచైనా ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చునని చెప్పారు. ఈ మేరకు ఉచిత ఇసుక విధానంలో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ఇసుక కావాల్సిన ప్రజలు తమకు సమీపంలో ఉన్న గ్రామ సచివాలయానికి వెళ్లి కేవలం కూలి, రవాణా ధర చెల్లిస్తే సరిపోతుందని చెప్పడం జరిగింది. కానీ ఎలా చూసినా అంతదూరం వెళ్లి ఇసుక తెచ్చుకోవడం సామాన్యులకు భారంగా మారింది. ఈ కారణంగా ఇసుక అక్రమార్కుల ద్వారా తరలిపోతోంది. ఇప్పటికైనా అధికారులు జిల్లాలో ఇసుకను అందుబాటులోకి తేవడంతో పాటు ఇసుకను అక్రమ మార్గాల్లో తరలిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాల్సి ఉంది.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

ప్రజా సంక్షేమమే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం శనివారం సాయంత్రం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వందరోజుల పాలన ప్రజలను సంతోషపరిచేలా ఉందని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి కోసం ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సహకారంతో కనిగిరి అభివృద్ధికి తాను కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డేనియల్ జోసెఫ్, టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, రాచమల్ల శ్రీనివాసరెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ అష్రాద్, నాగార్జున యాదవ్, చింతలపూడి తిరుపాలు, ఈదర రవికుమార్, పాలూరి సత్యం, నాగిరెడ్డి, గౌడ్, చిలకపాటి లక్ష్మయ్య, తమ్మినేని సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి
టిడిపి నాయకుల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన దోలా తిరుపతి నారాయణ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారు. ప్రమాద బాధితుడికి కోవిలంపాడు గ్రామానికి చెందిన టిడిపి మండల నాయకులు షేక్ నాయబ్ రసూల్ బడే, ఒంగోలు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ బాషా శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాద బాధితుడు తిరుపతి నారాయణకు 20 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, రావుల సూరి, షేక్ ఖలీల్, రుసుం ఖాజావలి, షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

షాలేమురాజును ఆదర్శంగా తీసుకోవాలి: ఎంఈఓ

ప్రజాశక్తి-పొదిలి



తల్లిదండ్రులను సన్మానిస్తున్న ఎంఈఓలు

షాలేమురాజును ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం పొదిలి పట్టణానికి చెందిన విద్యార్థి ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు కైవసం చేసుకొని మెడికల్ సీటు సాధించిన సందర్భంగా విద్యార్థిని, తల్లిదండ్రులను స్థానికులు ఘనంగా సత్కరించారు. పట్టణంలోని టైలర్స్ కాలనీ కి చెందిన గుంటూరి జోసఫ్ కిషోర్ (పుల్లయ్య), ఉదియమ్మల ద్వితీయ కుమారుడు గుంటూరి షాలేమురాజు ఇటీవల జరిగిన నీట్ పరీక్షల్లో 600 మార్కులు సాధించి కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలలో ఉచిత మెడికల్ సీట్ సాధించారు. ఈ సందర్భంగా షాలేమురాజు ప్రాథమిక విద్యనభ్యసించిన స్థానిక బాప్టిస్ట్‌పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం అభినందన సభ జరిగింది. ఎంఈఓ-2 ఎం నాగలక్ష్మి, అప్పటి ప్రధానోపాధ్యాయులు ఎస్ఎల్ నారాయణ, ఉపాధ్యాయులు పి విజయలక్ష్మి, వి మల్లికార్జునరావు, ఎస్ సుబ్బారావు, డి గురమ్మ, కాటూరి విజయలక్ష్మి, పందిటి సుజాత, సుధాకర్‌బాబు, ఎస్ఎంసి ఛైర్మన్ గ్రామప్రజలు పాల్గొన్నారు.

అక్రమ బదిలీలపై విచారణ జరపాలి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట శనివారం రెండోరోజు విద్యుత్ శాఖ ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో తమ సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహించారు. విద్యుత్ శాఖ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు ఎల్ఎస్ఎస్ అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన బదిలీల నియమ నిబంధనలు పాటించకుండా, అక్రమంగా బదిలీల జాబితాలో లేకపోయినప్పటికీ బదిలీలు చేపట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ యల్ ఎస్ ఎస్ అనిల్ కుమార్, డివిజన్ కార్యదర్శి సిహెచ్ హరికృష్ణ, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ శ్రీనివాసులు, షేక్ అబ్దుల్ కరీం, డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి కృష్ణ, ట్రెజరర్ జి రమేష్, ఆరు మండలాల పరిధిలోని విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది మెరుగైన సేవలందించాలి

ప్రజాశక్తి-దొనకొండ

గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు మెరుగైన సేవలందించాలని టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సిడిపిఒ భారతి అధ్యక్షతన పోష్టికాహార మాసోత్సవాల కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు తయారుచేసిన స్టాల్‌లో ఉంచిన పౌష్టికాహార పదార్థాలను ఆమె పరిశీలించారు. అనంతరం పలువురు గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీదేవి, ఎంఈఒ సాంబశివరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుభాషిణి, టిడిపి నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దొనకొండ ఎంపీడీవోగా శ్రీదేవి

ప్రజాశక్తి-దొనకొండ



దొనకొండ ఎంపీడీవోగా ఎం శ్రీదేవి స్థానిక కార్యాలయంలో శనివారం బాధ్యతలు చేపట్టారు. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలో పనిచేస్తూ అధికారుల ఉత్తర్వుల మేరకు దొనకొండకు బదిలీపై వచ్చారు. గత రెండేళ్లు ఎంపీడీవోగా పనిచేసిన వసంతరావునాయక్‌కు జడ్పీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

లబ్ధిదారులకు అవగాహన

ప్రజాశక్తి-హనుమంతునిపాడు



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ

హనుమంతునిపాడు మండలం వేములపాడు గ్రామంలో మన ఇల్లు మన గౌరవం గృహ లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రంగ సుబ్బరాయుడు మాట్లాడుతూ బిల్లులు ఆగిపోయిన గృహలను వెంటనే పూర్తి చేసుకోవాలని కోరారు. బిల్లుల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వెంటనే అకౌంట్లో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల తిరుపతయ్య, ఈవోఆర్‌డి మస్తాన్ షరీఫ్, హౌసింగ్ ఎఇ కొండయ్య, సచివాలయం సిబ్బంది, గృహ లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్



జెండాను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని, వెంటనే సంక్షేమ పథకాలను అమలు చేసి పేదలకు ఆసరా కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ కోరారు. శనివారం సిఎస్ పురం పార్టీ శాఖ మహాసభ ఎస్టీ కాలనీలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి రాష్ట్రానికి నిధులు తీసుకురావాలని కోరారు. మతపరమైన వ్యాఖ్యలతో ప్రజలను రెచ్చగొట్టి ప్రజల మధ్య వైషమ్యాలను సృష్టించటం తగదన్నారు. మతపరమైన వ్యాఖ్యలు చేయడం వల్ల బిజెపి ఉన్మాద చర్యలకు ఊతమిచ్చినట్లు అవుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు, ఊసా రాజ్యలక్ష్మి, నర్సింహులు, పోలయ్య, కరిముల్లా, అంకమరావు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

బూచేపల్లి పర్యటన

ప్రజాశక్తి-తాళ్లూరు: తాళ్లూరులో మాజీ ఎంపీపీ కోట రామిరెడ్డి దశ దిన కర్మ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ శనివారం హాజరయ్యారు. వైసిపి మండల అధ్యక్షుడు తూము సుబ్బారెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన్‌రెడ్డి, గొల్లపాటి మోషే, పులి బ్రహ్మారెడ్డి, పులి ప్రసాదరెడ్డి, బ్రహ్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బారావు, ఐవి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ పోయినది

ఏపి గవర్నమెంట్ ఆంధ్ర యూనివర్శిటీ-విశాఖపట్నం వారు జారీ చేసిన ఎపిసెట్/5577/2024 రోల్ నెంబర్-032700125 కోర్స్ -సోషల్ వర్క్ సర్టిఫికెట్ పెద్దారవీడు నుండి హైదరాబాదు పోయే క్రమంలో దేవరాజుగట్టు వయా కుంట మధ్యలో పోయినది.

పేరు : వై.దిలీప్‌కుమార్, తండ్రి వెంకటయ్య, పెద్దారవీడు గ్రామం, పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా. సెల్ నెంబర్-9441777597.

ఎవరికైనా దొరికిన యెడల అందజేయగలరనిమనవి.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 45/2022

దుగ్గినబోయిన బాల రాజయ్య ...వాది
యెదరి
మంచికంటి వెంకట రంగ సుబ్బరాయుడు...ప్రతివాది

To
ప్రతివాది చిరునామా
మంచికంటి వెంకట రంగ సుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, బేస్తవారిపేట గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసియున్నందున, మీకు సమను నిమిత్తము 30-09-2024 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేది:30-09-2024 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 30-09-2024 ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 1/2022

కరేటి నారాయణరెడ్డి ....వాది
యెదరి
మంచికంటి వెంకట రంగ సుబ్బరాయుడు..ప్రతివాది

To
ప్రతివాది చిరునామా
మంచికంటి వెంకట రంగ సుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, బేస్తవారిపేట గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 30-09-2024 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 30-09-2024 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 30-09-2024 ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:6/2024

అద్దగడ్డ మల్లికార్జునరావు మరియు ఒకరు...వాదులు
వర్సెస్
గుంటూరి కోటేశ్వరమ్మ మరియు ఇతరులు ...ప్రతివాదులు

టు,
D4) గుంటూరి పెద వెంకటసుబ్బారెడ్డి, తండ్రి పెద్ద పిచ్చిరెడ్డి, R/o తాడేపల్లి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా.
D5) గెల్లి సుబ్బలక్ష్మి, భర్త శేషి రెడ్డి, R/o తాడేపల్లి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా.
D7) గుంటూరి అంజి రెడ్డి, తండ్రి చిన్న వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పెద్ద పిచ్చిరెడ్డి, R/o రాణి గారి తోట, చలసాని నగర్, విజయవాడ టౌన్, కృష్ణా జిల్లా.
D22) గుంటూరి ప్రమీల రాణి, భర్త సుబ్బారెడ్డి, R/o అపూర్వ అపార్ట్మెంట్స్, మూడవ భవనము, ఫ్లాట్ నెంబర్ : 701, తాడేపల్లి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా.
D23) గుంటూరి అంజి రెడ్డి, తండ్రి రమణా రెడ్డి(లేట్), R/o కృష్ణలంక, విజయవాడ సిటీ, కృష్ణా జిల్లా.
D24) గుంటూరి నారాయణ రెడ్డి, తండ్రి రమణా రెడ్డి(లేట్), R/o కృష్ణలంక, విజయవాడ సిటీ, కృష్ణా జిల్లా

పై నెంబరు దావాలో అనేక పర్యాయము లు పై దావాలో దావా సమన్లు జారీ చేసినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు పై ఆర్డర్ వేస్తూ దావాను తే :03-10- 2024 దినకు వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా రోజు మీరు ఉదయం గం 10:30 ని.లకు పై వారి కోర్టులో మీరు స్వయంగా గాని, లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల సదరు దావాను మీపరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ : 03-10-2024
దరిశి
తేది : 28-09-2024 ఇట్లు
ముల్లా ఖాదర్ వలి,
వేముల వి.వి.ఎస్.ప్రసాద్,
వాదుల తరుపు న్యాయవాదులు,
దరిశి & పొదిలి,
ప్రకాశం జిల్లా.
సెల్ : 9704764886.


పేదలందరికీ ఇళ్లు నిర్మిస్తాం

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

గృహ నిర్మాణదారులకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - గిద్దలూరు

పేదలందరికీ ఇళ్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహనిర్మాణ శాఖ, నగర పంచాయతీ కమిషనర్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజానగర్‌లో నిర్వహించిన 'మన ఇళ్ళు - మన గౌరవం' కార్యక్రమంలో భాగంగా రాజానగర్‌లో గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ మాట్లాడుతూ నాడు వైసీపీ పాలనలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు తానే ఇళ్ళు కట్టిస్తానని చెప్పి మోసం చేశారన్నారు. కాలనీల్లో కనీసం మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. తెలుగుదేశం హయాంలో పేద ప్రజల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను జగన్ రెడ్డి పేద ప్రజలపై అక్కసుతో లబ్ధిదారులకు అందకుండా నిలిపివేశారన్నారు. కానీ 2024లో అధికారంలోకి వచ్చిన చంద్రన్న కూటమి ప్రభుత్వం లబ్ధిదారుల గృహాలపై ఎటువంటి పక్షపాతం లేకుండా, ఇళ్లు నిర్మించుకున్న కాలనీల్లో మౌలిక వసతులు, తాగునీరు, రోడ్డు నిర్మాణాలు, విద్యుత్ దీపాలు వంటి వసతులను కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ లే అవుట్‌లలో లబ్ధిదారులు నిర్మాణాలను డిసెంబర్ నాటికీ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, 2వ వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, నగర పంచాయతీ కమిషనర్ వెంకటదాసు, హౌసింగ్ ఈఈ శర్మ, డీఈ ఖదీర్ బాషా, ఎమ్మార్వో ఆంజనేయ రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, బిల్లా రమేష్, పాలుగుళ్ల చిన్న శ్రీనివాసరెడ్డి, లోక్కు రమేష్, దేమా శ్రీరాములు, గడ్డం భాస్కర్ రెడ్డి, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

మార్కాపురం రూరల్: మండల పరిధిలోని ఇరుపూరులో మన ఇల్లు మన- మన గౌరవం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ఇంటి నిర్మాణంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఈ పవన్ కుమార్ మాట్లాడుతూ ఇడుపూరు గ్రామానికి 100 ఇల్లు మంజూరు కాగా 30 గృహాలు పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన లబ్ధిదారులంతా మార్చిలోగా నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్న మహేశ్వరి సుబ్బారెడ్డి, మండల విస్తరణ అధికారి రామ్మోహన్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కరిముల్లా, టిడిపి నాయకులు అల్లూరయ్య, నాగేంద్ర, గాలయ్య, జనసేన నాయకులు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: యర్రగొండపాలెం సమీపంలోని మిల్లంపల్లి లేఅవుట్‌లో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి విష్ణువర్ధన్‌రావు మాట్లాడుతూ మిల్లంపల్లి లే అవుట్‌లో మొత్తం 470 పక్కా గృహాలు మంజూరు కాగా కేవలం 86 గృహాలు మాత్రమే నిర్మాణాలు పూరైనట్లు తెలిపారు. 384 మంది పక్కా గృహాలు నిర్మించుకోవాల్సి ఉందన్నారు. 2025 మార్చిలోగా నిర్మాణాలు పూర్తి చేయాలని, లేకుంటే బిల్లులు రావని చెప్పారు. ఇప్పటికే మిల్లంపల్లి లే అవుట్‌లో విద్యుత్ సౌకర్యం, రహదారుల సౌకర్యం, మంచినీటి సౌకర్యం కల్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ ఎస్‌వి సురేష్ బాబు, ఎంపిడిఓ ఎస్‌ఎండి సలీం, తహశీల్దార్ ఏ.బాల కిశోర్, ఏపిఎం అడ్వర్డ్, హౌసింగ్ ఏఈ అంజిరెడ్డి పాల్గొన్నారు.

కొండపి: మండలంలోని పెరిదేపిలో గృహనిర్మాణదారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరు అయిన వాటికి కూడా కొత్త ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణమూర్తి, హౌసింగ్ ఏఈ పి.భూపతి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు చిన్నారుల మిస్సింగ్‌పై కేసు

ప్రజాశక్తి-మద్దిపాడు



భూమిక



మహేష్

ఇద్దరు చిన్నారులు మిస్సింగ్‌పై స్థానిక స్టేషన్‌లో కేసు నమోదు అయింది. వివరాల్లోకి వెళితే.. నెల్లూరు జిల్లా జలదంకి మండలం కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన నాగులూరి లాజరు ఈనెల 21వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి బాతులు మేపుకొనుటకు మండల పరిధిలోని దొడ్డవరపాడు పొలాల్లో గుడిసెలు వేసుకొని ఉన్నారు. ఈనెల 26వ తేదీ శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు నాగులూరి మహేష్ (10), నాగులూరి భూమిక (9)ని గుడిసెలో ఉండమని చెప్పి లాజరు తన భార్యతో కలిసి సొంతూరు వెళ్లి వస్తామని చెప్పి వెళ్ళాడు. తిరిగి శనివారం ఉదయం 10 గంటలకు దొడ్డవరప్పాడు పొలాల్లో గుడిసెలు వద్దకు వచ్చి చూడగా పిల్లలు కనిపించడం లేదని, ఎంత వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చినట్లు ఎస్సై శివరామయ్య తెలిపారు. ఆచూకీ తెలిసినవారు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కొమరోలు

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొమరోలు శాఖ మేనేజర్ అబ్దుల్ ఫరూక్ అన్నారు. కొమరోలు మండలం ఎస్‌బిఎన్‌ఆర్‌ఎమ్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వం అలవర్చుకోవాలని, ప్రతి ఒక్క అంశం పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందుగుల వెంకట సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ ఏరువ రేవతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌లో తనిఖీ

ప్రజాశక్తి - గిద్దలూరు

పట్టణంలోని అన్నా క్యాంటీన్‌లో శనివారం ఉదయం మున్సిపల్ కమిషనర్ వెంకటదాస్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అన్నా క్యాంటీన్ కౌంటర్, అక్కడి సదుపాయాలను పరిశీలించారు. భోజనంలోని నాణ్యతను పరిశీలించారు. ప్రతిరోజు మూడు పూటలా భోజనం సమయానికి అందించాలని నిర్వాహకులకు సూచించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్నం వృథా కాకుండా చూడాలని ఆయన అన్నారు.

రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో 108 వాహనాలు నిలిపేందుకు, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు రోడ్డు నిర్మించుందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ డీఈ సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం ఆయన ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడడుతూ ఆసుపత్రిలో రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తే ఉన్నతాధికారులకు పంపి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ నాగమల్లేశ్వరి, టిడిపి నాయకులు భట్టు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస యాదవ్, పిఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



భగత్‌సింగ్‌కు నివాళులు అర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భగత్‌సింగ్‌కు నివాళి

ప్రజాశక్తి-చీమకుర్తి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం పంగులూరి కృష్ణయ్య భవనంలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాజు మాట్లాడుతూ యువత దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్‌సింగ్ చరిత్రను గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగత్‌సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఏర్పాటు చేసిన ఒకటిన్నర ఏడాది కాలంలో 400పైగా రక్తదానాలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు డి.వాసుబాబు, మండల నాయకులు ప్రవీణ్, పుష్పరాజ్, తేజ, అభిరామ్ పాల్గొన్నారు.



నూకసాని బాలాజీని సన్మానిస్తున్న యోగానంద్

'నెమలిగుండ్ల'ను పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి- రాచర్ల

రాచర్ల మండల తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు కటికే యోగానంద్, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి లు శనివారం ఆంధ్రప్రదేశ్ టూరిజం చైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీని కలిశారు. రాచర్ల మండలం జేపి చెరువు పరిధిలో గల ప్రసిద్ధ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయాన్ని పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. నూకసాని బాలాజిని శాలువా పుష్పగుచ్చంతో సన్మానించారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రవ్యాప్తంగా అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ అక్టోబరు 2వ తేదీన రాష్ట్రంలోని అన్ని మునిసిపల్ కార్యాలయాల వద్ద సత్యాగ్రహ దీక్షలు యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మార్కాపురం మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణకు, ఎంఇఒ బి.రాందాస్ నాయక్‌లకు విషయాన్ని తెలియజేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నోటీసులను శనివారం అందించారు. ఉద్యమాలు ఉధృతం కాకముందే సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఒ.వి.వీరారెడ్డి, జిల్లా మునిసిపల్ టీచర్స్ కన్వీనర్ ఎన్.ఎస్.ఎ.ఎల్.రవికుమార్, కోశాధికారి ఎం.శ్రీనివాస నాయక్, జిల్లా కౌన్సిలర్ పి.విజయలక్ష్మి, పి.అంకమ్మ, వై.లక్ష్మి, సిహెచ్.శ్రీనివాసులు, ఎన్.ఏలియా, వి.అల్లూరయ్య, ఎం.శ్రీనివాసరెడ్డి, పి.నాగ ఫణీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

సీతారాం ఏచూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-మార్కాపురం

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఈటీవీ హైదరాబాద్ బ్యూరో తన్నీరు నారాయణల మృతికి ఎపియుడబ్ల్యుజె ఘన నివాళులు అర్పించింది. ఈ మేరకు మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. సీతారాం ఏచూరి ప్రజల కోసం జీవించారన్నారు. ఆయన చాలా పత్రికలకు కథనాలు రాశారన్నారు. ఎడిటర్‌గా పని చేశారన్నారు. సంపన్న కుటుంబంలో జన్మించిన ఏచూరి పీడిత ప్రజల పక్షాన నిలబడ్డారన్నారు. పశ్చిమ ప్రకాశానికి చెందిన తన్నీరు నారాయణ మీడియా రంగంలో ఉన్నత స్థాయికి ఎదగడం ఈ ప్రాంతానికి గర్వకారణమన్నారు. ముందుగా సీతారాం ఏచూరి, తన్నీరు నారాయణల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు ఎన్‌వి.రమణ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు డి.మోహన్‌రెడ్డి, మీడియా ప్రతినిధులు మూల అల్లూరిరెడ్డి, బాష, జి మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

గుర్రం జాషువాకు నివాళి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా శనివారం ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అయన తన కవితలతో సమాజంలోని కుళ్లును ఎండగట్టాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహార ట్రస్ట్ అధ్యక్షులు అల్లు వెంకటేశ్వర్లు, ఉపాసక గాండ్ల హరిప్రసాద్, అడ్వకేట్ పోకూరి కోటయ్య, అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు పులగర కృష్ణయ్య, దళిత్ రైట్స్ అధ్యక్షులు తులిబిల్లి అశోక్ బాబు, దేవరకొండ శ్రీనివాసులు, బొడ్డు తిరుపతిస్వామి, దామవరపు రాంబాబు, పాలేపు మాధవరావు, ఏపూరి శ్రీనివాసులు, వై.ఉజ్వల్, నాంచార్లు ఉన్నారు.

యర్రగొండపాలెం:

అంటరానితనంపై ఉక్కు పాదం మోపిన మహాకవి గుర్రం జాషువా అని తహశీల్దార్ ఏ.బాల కిశోర్ పేర్కొన్నారు. శనివారం యర్రగొండపాలెం పట్టణంలో కవి గుర్రం జాషువా జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పి.ఆంజనేయులు, ఈవోఆర్డీ ఈదుల రాజశేఖర్‌రెడ్డి, ఆలేటి నాగయ్య, సార్డ్స్ సంస్థ ఏపిఎం మందా మరియబాబు, ఆర్అండ్‌బి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మండ్ల సుబ్బయ్య, గోనా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం ఆధ్వర్యంలో..

యర్రగొండపాలెం పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకురాలు కటికల ఝాన్సీ జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆధునిక కవిత్వంతో తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంటు తన కలంతో సమాజంలో జరిగే మూఢకమ్మకాలను సైతం కడిగి పారేసిన నవయుగ కవి చక్రవర్తిత గుర్రం జాషువ అన్నారు.



శింగరాయకొండలో గుర్రం జాషువాకు నివాళులర్పిస్తున్న దృశ్యం



వసతి గృహాల్లో తనిఖీ చేస్తున్న న్యాయమూర్తి

విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - అద్దంకి

ఎపి న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రభుత్వ వసతి గృహాల తనిఖీలో భాగంగా సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డి నాగ వెంకటలక్ష్మి స్థానిక శ్రీ చైతన్య బదిరుల పాఠశాల, కాకానిపాలెం జడ్పీహెచ్‌ఎస్ వసతి గృహాలను శనివారం పరిశీలించారు. విద్యార్థులకు నీటి సౌకర్యం, గదుల్లో ఫ్యాన్లు తనిఖీ చేశారు. విద్యార్థుల వసతి గృహాలను పరిశీలించి తగు సూచన చేశారు. అటెండెన్స్, స్టాక్ రిజిస్టర్స్ పరిశీలించారు. హాస్టల్లో అందజేస్తున్న ఆహారం, ఇతర సౌకర్యాల గురించి విచారించి తగు సూచనలు చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని సూచించారు.



కమిషనర్‌ను కలిసిన మున్సిపల్ కార్మిక నాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - అద్దంకి

పురపాలక సంఘ కమిషనర్‌ను సిఐటియు నాయకులు పి తిరుపతిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్మికులు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ డి రవీంద్రబాబు మాట్లాడుతూ అధికారులు, కార్మికులు స్నేహపూర్వక వాతావరణంలో కలసి మెలసి పట్టణ అభివృద్ధికి మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మీ హక్కులకు భంగం కలగ కుండా తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రశ్నించి పనిచేసి పై అధికారుల మన్నుల పొందాలన్నారు. మున్సిపల్ కార్మిక యూనియన్ అధ్యక్షులు పి ఆదాం, భీష్మ, అలివేలమ్మ, సుబ్బారావు, నాగేశ్వరరావు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు గోపికృష్ణ

చదువుతోనే ఉన్నత భవిష్యత్తు

ప్రజాశక్తి - చీరాల

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులు వేస్ట్ పిక్కర్స్ సంచారజాతులకు స్థానిక ఎన్జీఒ హెూం నందు శనివారం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు కె గోపికృష్ణ మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్స్, సంచార జాతులకు ప్రభుత్వం అన్ని సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యేవిధంగా చర్యలను తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించి ఆధార్ కార్డులు మంజూరు, ఆధార్ కరెక్షన్స్ చేయిస్తామని తెలిపారు. దళిత గిరిజన బడ్జెట్ వాచ్ స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి రమణమూర్తి మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్లు దుర్భరమైన జీవితం గడుపుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రామకృష్ణ, ఉషారాణి, ఎన్జీఒల ప్రతినిధులు డేవిడ్ రాజు, రాజా సొల్మన్, యేసురత్నం, బాబురావు, డిబిఆర్సి ప్రతినిధులు డి కోటేశ్వరరావు, వి భగవాన్, శ్రీలత పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రథమ మహాసభలు

ప్రజాశక్తి - రేపల్లె

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా ప్రథమ మహాసభ సందర్భంగా భట్టిప్రోలులోని కామ్రేడ్ దివి లీలాంబరరావు సెంటర్ (రథం సెంటర్) నందు గల కామ్రేడ్ బట్టు వీరనారాయణమూర్తి హాలు (రైలుపేట సొసైటీ మగ్గాల షెడ్డు) నందు 'చేనేతకు శాశ్వత రక్షణ' అనే అంశంపై సదస్సు జరుగుతుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ అన్నారు. సదస్సుకు చేనేత కార్మికులు హాజరుకావాలని కోరారు. ఇసుకపల్లి, పేటేరు, ఓల్డ్ టౌన్ చేనేత కార్మికులను కలిసి ప్రచారం నిర్వహించినట్లు చేనేత కార్మిక సంఘం సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మురుగుడు సత్యనారాయణ తెలిపారు. ఐద్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, టిడిపి చేనేత విభాగం నాయకులు జివి నాగేశ్వరరావు, చేతివృత్తుల జిల్లా కమిటీ కన్వీనర్ పి కొండయ్య, ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె శివదుర్గారావు, ఎఐటియుసి చేనేత కార్మిక సంఘం నాయకులు జి బాలాజి, భట్టిప్రోలు జెడ్‌పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజి పాల్గొటారని తెలిపారు. చేనేతపై కేంద్రం విధించిన జిఎస్‌టి పూర్తిగా రద్దుచేయాలని కోరారు. చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. చేనేత కార్మికుల సమస్యలను చర్చించే ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డును పునరుద్ధరించాలని అన్నారు. ఇండ్లు లేని చేనేత కార్మికులకు 3 సెంట్ల స్థలం కేటాయించి మగ్గం షెడ్డుతో కూడిన పక్కా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరారు. ప్రకృతి విపత్తుల్లో చేనేత కార్మికులకు నష్టపరిహార జిఓను పునరుద్ధరించాలని కోరారు. చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు పునరుద్ధరించి ఏడాదికి రూ.50వేలు కేటాయించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జి నాగరాజు, కె రమేష్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న చేనేత నాయకులు

సాంకేతిక సమస్యలు పరిష్కరించుకోవాలి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఇటీవల కురిసిన భారనీ వర్షాలు, వరదలకు జరిగిన పంట నష్టం రైతులకు బ్యాంకు కాతాల్లో నగదు జమ చేసినట్లు ఎఒ టి బాలాజీ గంగాధర్ తెలిపారు. కొంత మంది బ్యాంకు ఖాతాలు ఆధార్ లింకు కాకపోవడం, వారి బ్యాంకు ఎకౌంట్లు ఇన్ యాక్టివ్‌గా ఉండడంతో పంట నష్ట పోయిన నగదు జమ కాలేదని తెలిపారు. ఈ మేరకు వారి జాబితాలను ఆయా గ్రామాల పరిధిలో రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించినట్లుగా తెలిపారు. రైతులు ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి బ్యాంకు ఖాతాలను సరి చేయించుకొని అందజేయాలని కోరారు. ఆధార్ లింకు కానీ అకౌట్లు 125ఉన్నాయని, బ్యాంకు ఎకౌంటులు యాక్టివ్ లో లేని ఖాతాలు 67ఉన్నాయని తెలిపారు.



నష్టం జమకాని రైతుల వివరాలు ప్రదర్శిస్తున్న ఎఒ

నీటిని తరలించేందుకు చర్యలు తీసుకుంటాం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక విఠలేశ్వర నగర్ కాలనీలో వర్షపు నీరు నిలబడి ప్రజలు అవస్థలు పడుతున్న దృష్ట్యా తక్షణమే బయటకు తరలించేందుకు పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని తహశీల్దారు మేక శ్రీనివాసరావు సూచించారు. శనివారం ఆయన కాలనీని పరిశీలించారు. వెల్లటూరు ఛానల్‌లో నీటిని తగ్గించి దాని ద్వారా నీటిని బయటకు మళ్ళించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించామని అన్నారు. గత మూడు రోజులు పాటు కురిసిన భారీ వర్షాలకు చేనేత కార్మికుల మగ్గం గుంటలోకి వర్షపు చేరిందని అన్నారు. దీనిని పరిశీలించి నమోదు చేసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఐలవరంలో మగ్గం గుంటలోకి నీరు చేరిన వాటిని నమోదు చేసుకున్నట్లు తెలిపారు. అదే రీతిలో భట్టిప్రోలు, అద్దేపల్లిలో వర్షం నిరు నిలబడిన మగ్గం గుంటలను పరిశీలించి నమోదు చేయాలని ఆదేశించారు. నష్టం వివరాలు ఉన్నతాధికారులకు పంపి సహాయం అందేలా చూస్తామని తెలిపారు. ఆర్ఐ శివరామకృష్ణ, విఆర్ఒ ప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



విటలేశ్వర్ నగర్ పరిశీలిస్తున్న తహశీల్దారు శ్రీనివాసరావు

వాహనదారులకు పోలీసుల సూచనలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, గొడవలు, సిసి కెమెరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండి నేరాలు నియంత్రణకు తోడ్పాటు అందించాలని రేపల్లె రూరల్ సీఐ బి సురేష్ బాబు కోరారు. విజిబుల్ పోలీసింగ్లో భాగంగా మండలంలోని కనగాల గ్రామంలో స్థానికులకు అవగాహన కల్పించారు. నేరాల అదుపులో పోలీసులకు సహకరించాలని కోరారు. అధిక వేగం కారణం అవుతుందని యువత అధిక వేగాన్ని తగ్గించుకోవాలని కోరారు. సాధ్యమైనంత వరకు సీసీ కెమెరాలను ఉపయోగించాలని దుకాణదారులు, గృహ అవసరాలకు తప్పని సరిగా సీసీ కెమెరాలు ఉపయోగించాలని సూచించారు.

కారంచేడు : సైబర్ నేరాలు, దొంగతనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వెంకట్రావు చెప్పారు. గ్రామస్తులకు పలు అంశాలపై శనివారం అవగాహన కల్పించారు. దొంగతనాలు అరికట్టేందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు తెలిపారు.



సూరేపల్లిలో మాట్లాడుతున్న ఎస్ఐ శివయ్య

భట్టిప్రోలు : చట్టాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ఎం శివయ్య అన్నారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తగిన విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మండలంలోని సూర్యపల్లి గ్రామస్తులతో శనివారం రచ్చబండ నిర్వహించారు. గ్రామంలో చిన్నచిన్న విభేదాలు ఉంటే వాటిని పరిష్కారం చేసుకునేందుకు చొరవ చూపాలని అన్నారు. కేసు నమోదు చేసుకునేందుకు ముందుకు వచ్చేవారు అక్కడికి రాలేని పరిస్థితుల్లో ఉంటే గ్రామ సభ ద్వారా సమస్యను తన దృష్టికి తీసుకు రావచ్చని తెలిపారు.



భగత్ సింగ్, జాషువాలకు నివాళులర్పిస్తున్న అమ్రేష్

భగత్‌సింగ్, జాషువా జయంతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అద్దేపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్, గుర్రం జాషువా జయంతి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ప్రశాంతి, పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ అమ్రేష్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి మనోజ్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ 23ఏళ్ల వయసులోనే ప్రాణ త్యాగం చేశాడని అన్నారు. అటువంటివారిని స్ఫూర్తిగా తీసుకొని చదువుకుంటూ జ్ఞానాన్ని సంపాదిస్తూ భగత్ సింగ్ కలలు కన్నా సమ సమాజ స్థాపన కై విద్యార్థులు ముందుకు కదలాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నిమ్మరాజు నాగేశ్వరరావు

ఘంటసాల గానం మధురం

ప్రజాశక్తి - అద్దంకి

ఏపిఎస్‌ఆర్టిసి రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ సేవాసదన్లో 'ప్రతిభావంతులు సభ' శనివారం నిర్వహించారు. సభకు నిమ్మరాజు నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. సభలో సినీ గాయకులు ఘంటసాల రామకృష్ణ గురించి సాహితీ స్రవంతి ఉపాధ్యక్షులు మిట్టా కామేశ్వరశర్మ ప్రసంగించారు. 5వేల పాటలకు పైగా పాటలు పాడటంతో పాటు 16సినిమాల్లో నటించి, విలక్షణమైన గాత్రంతో ఎందరికో ఆదర్శంగా నిలచి అపర ఘంటసాలగా పేరు పొందిన గొప్ప గాయకుడని అన్నారు. అనంతరం సినీ నటులు రంగనాథ్ గురించి ఆర్‌వి రాఘవరావు ప్రసంగిస్తూ ఏన్నో విలక్షణ నటనతో తెలుగు వారు మరచిపోలేని పాత్రలతో మంచి నటుడుగా పేరు పొందారని అన్నారు. పంతులమ్మ, ఈ చదువులు మాకొద్దు వంటి గొప్ప సినిమాల్లో గొప్ప నటన మరువలేదని అన్నారు. అన్నమనేని వెంకట్రావు, పిసిహెచ్ కోటయ్య, ప్రసాద్, బాలు, మక్కేన చిన్న, వివి బ్రహ్మం, చెన్నుపాటి రామాంజనేయులు, వై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సాహితి స్రవంతి అధ్యక్షులు చండలూరి నారాయణరావును శాలువాతో సత్కరించారు.



ఇఒకు చెక్కులు అందజేస్తున్న దాతలు

ఆలయానికి విరాళం

ప్రజాశక్తి - అద్దంకి

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖ మండప నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన జమ్మలమడక వెంకట శ్రీనివాస నాగేంద్ర, మాధురి దంపతులు దేవస్థానం పరిపాలన భవనంలో రూ.3,33,333, దర్శి మండలం పాపిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన వర్రా రమణారెడ్డి, అనూష దంపతులు రూ.1,01500 చెక్కులను సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి ఎం తిమ్మనాయుడుకు అందించారు.

సొంత ఇంటి కలను నెరవేర్చుకోండి.. కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో గహాలు నిర్మించుకొని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి కోరారు. 'మన ఇల్లు – మన గౌరవం' కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణం, మూలపాలెం లేఅవుట్‌లో గహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన సదస్సు శనివారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 3,436 ఇళ్లు రూఫ్, లెంటిల్ స్థాయిలో ఉన్నాయన్నారు. డిసెంబర్ 2024 చివరి నాటికి లబ్ధిదారులు పూర్తి చేయాలన్నారు. వివిధ దశలలో ఉన్న 18,526 ఇళ్లను మార్చి 2025 నాటికి పూర్తి చేయాలన్నారు. తదుపరి కేంద్రం నుంచి వచ్చే నిధులు ఆగిపోతాయన్నారు. మార్చి 2025 తరువాత యూనిట్ ధర పెంచటం కానీ, బిల్లులు చెల్లించటం వంటివి కేంద్రం నుంచి నిలిచిపోతాయన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రతి ఇంటికి లబ్ధిదారుల అవసరం మేరకు స్వయం సహాయక సంఘాల ద్వారా అదనవు రుణం మంజూరు చేసి, ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవడానికి సహకారం అందిస్తామన్నారు. లబ్ధిదారులకు మంజూరైన ప్రతి ఇంటిని మార్చి 2025 లోపుగా పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని, అలానే ప్రతి లేఅవుట్‌నకు ఒక లేఅవుట్ ప్రత్యేక అధికారిని, ప్రతి సచివాలయానికీ ఒక సచివాలయ ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేశామన్నారు. నియమితులైన ప్రత్యేక అధికారులు గృహ నిర్మాణాలపై పర్యవేక్షిస్తారన్నారు. గహ నిర్మాణాలకు కావలసిన సిమెంట్, ఇసుక, ఇనుము మొదలగు వాటిని లబ్ధిదారులకు అందుబాటులో ఉంచామన్నారు. బిల్లులు చెల్లించుటలో ఎలాంటి అలసత్వం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సకాలంలో బిల్లులు చెల్లింపులు జరుగుతాయన్నారు. మూలపాలెం లేఅవుట్‌లో 1,054 గహాలను మంజూరు చేయగా ప్రస్తుతం 297 గహాలను నిర్మించారన్నారు. మిగిలినవన్నీ పునాది, లెంటల్, రూఫ్ స్థాయిలో నిలిచాయన్నారు. వాటిని త్వరగా పూర్తి చేసుకోవాలని వారిలో స్ఫూర్తినింపారు. కార్యక్రమానికి గహ నిర్మాణ శాఖ జిల్లా ప్రధాన అధికారి ప్రసాద్, బాపట్ల ఆర్‌డివో పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ పాల్గొన్నారు.

ఊరచెరువును అభివృద్ధి చేయాలని వినతి



కమిషనర్‌కు అర్జీ ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఊరచెరువు అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సిపిఎం బండ్లమిట్టశాఖ ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఊర చెరువులో కొంతభాగాన్ని మంచినీటి చెరువుగా, మరికొంత భాగాన్ని పిల్లల పార్కుగా, చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయం మీద కమిషనర్ వెంకటేశ్వరరావు, డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి, స్థానిక కార్పొరేటర్ బేతంశెట్టి శైలజ, టిడిపి నాయకులు బేతంశెట్టి హరిబాబు స్పందించారు. అర్జీ అందజేసిన వారిలో సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్, బండ్లమిట్ట శాఖ కార్యదర్శి పి నరసింహారావు, నాయకులు టి భక్తసింగ్‌రాజు, మాజీ కౌన్సిలర్ కె విశ్వసేన్ ఉన్నారు.

అసమానతలపై

జాషువా పోరాటం స్ఫూర్తిదాయకం

నివాళులర్పించిన కలెక్టర్, ఎస్పి



జాషువా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కులవివక్ష, సామాజిక అసమానతలపై గుర్రం జాషువా చేసిన అలుపెరుగని పోరాటం మనందరికీ స్ఫూర్తిదాయకమని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. జాషువా 129వ జయంతిని పురస్కరించుకొని గుర్రం జాషువా సాహిత్య, సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ప్రకాశం భవనంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. జాషువా విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంఘ సంస్కరణ కోసం సాహిత్యాన్ని ఆయుధంగా వాడుకొని జాషువా ఎన్నో గొప్ప రచనలు చేశారని కొనియాడారు. కవిగా, స్వాతంత్ర్య పోరాట యోధునిగా, సంఘ సంస్కర్తగా విశేషకృషి చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన జాషువాను స్మరించుకోవడం గొప్ప విషయమన్నారు. జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ ఐఏఎస్, ఐపిఎస్ వంటి సివిల్ సర్వీసులకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు కూడా జాషువా రచనలు పాఠ్యాంశాలుగా ఉన్నాయని, సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం జరిగిన సభలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ తెలుగు సాహిత్య రంగంపై గుర్రం జాషువా తనదైన ముద్ర వేశారని గుర్తు చేశారు కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ డి.సురేష్ కుమార్. గుర్రం జాషువా సాహిత్య సాంస్కృతిక సేవాసమితి అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య, కార్యదర్శి ఎండ్లూరి రవికుమార్ పాల్గొన్నారు.

కొరోనరీ యాంజియోగ్రామ్ ఎప్పుడు అవసరం.?



గుండె సంబంధిత సమస్యలపై కార్డియాలజిస్ట్ దగ్గరికి వెళ్లినప్పుడు పేషెంట్ లక్షణాలను బట్టి ఒక్కోసారి యాంజియోగ్రామ్ చేయాల్సి ఉంటుందని డాక్టర్ సూచిస్తారు. అసలు కొరోనరీ యాంజియోగ్రామ్ ఎందుకు.? ఏ లక్షణాలున్నప్పుడు డాక్టర్ సూచిస్తారు.? దీని వల్ల లాభాలేంటి.? అరుదుగా వచ్చే సమస్యలేంటి..? తదితర సందేహాలకు వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఉపాస్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్ చివుకుల సమాధానాలిచ్చారు.

\- ప్రజాశక్తి, ఒంగోలు

కొరోనరీ యాంజియోగ్రామ్ అనేది గుండెలోని రక్తనాళాలపై చేసే ప్రక్రియ.. ఇది రక్తనాళాలలో ఎక్కడ పూడికలు ఉన్నాయో తెలుసుకునే ప్రక్రియ. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాలను చూసి రక్తనాళాల పరిస్థితి యొక్క విశ్లేషణ లేదా రికార్డింగ్‌ను సూచించటానికి ఉపయోగించే రోగనిర్ధారణ ప్రక్రియ..



కొరోనరీ యాంజియోగ్రామ్ ఎలా చేస్తారు?

కొరోనరీ ఆంజియోగ్రామ్ అనేది సాధారణంగా ఆసుపత్రిలో నిర్వహించే ప్రక్రియ. ఇందులో గజ్జ, చేయి లేదా కాలులోని ధమనిలోకి (రక్తనాళాల) ఒక రంధ్రాన్ని చేసి, దాని ద్వారా 'షీత్' అని పిలువబడే ఒక సన్నని చిన్న గొట్టం పంపించటం జరుగుతుంది. క్యాథెటర్లు ఈ ట్యూబ్ ద్వారా గుండెకు సమీపంలోని రక్తనాళాల (కరోనరీ ఆర్టరీస్) భాగానికి తరలించబడతాయి. కాంట్రాస్ట్ మీడియం లేదా డ్రై అని పిలువబడే ఒక ప్రత్యేక ద్రవం క్యాథెటర్ ద్వారా గుండె రక్త నాళాలలోకి ఇంజెక్ట్ చేయబడుతుంది.

ఎక్స్-రే కిరణాలను ఉపయోగించి, డాక్టర్ మీ ధమనులు (రక్త నాళాల) మరియు గుండె గదులు ఎలా కనిపిస్తాయో చూడవచ్చు. ఎక్స్-రే చిత్రాలను తీసి ఫిల్మ్‌గా (సినీ యాంజియోగ్రామ్) నమోదు చేస్తారు. వివిధ కోణాల నుండి ధమనులను చూడటానికి వైద్యుడు కాంట్రాస్ట్ మాధ్యమాన్ని కొన్ని సార్లు ఇంజెక్ట్ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ సమయంలో, మీరు సురక్షితంగా పడుకుంటారు. క్యాథెటర్ను గేజ్‌కు కనెక్ట్ చేయడం ద్వారా మీ గుండె గదులు మరియు రక్తనాళాలలో ఒత్తిడిని కొలవవచ్చు. గుండె గదులు (ఛాంబర్లు) నుండి రక్త నమూనాలను తీసుకోవచ్చు. మీ గుండె పనితీరు మరియు రక్తపోటు పర్యవేక్షించబడతాయి.

ఎప్పుడు సూచిస్తారు?

మీకు ఛాతీ నొప్పి, శ్వాస ఆడకపోవడం లేదా గుండెదడ వంటి కొరోనరీ ఆర్టరీ డిసీజ్ (సిఎడి) లక్షణాలు ఉంటే కొరోనరీ ఆంజియోగ్రామ్ సిఫార్సు చేయబడవచ్చు. మీకు గుండెపోటు వచ్చి ఉంటే లేదా మీకు సిఎడి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటే కూడా ఇది సిఫారసు చేయబడవచ్చు.

యాంజియోగ్రామ్ తర్వాత?

కొరోనరీ యాంజియోగ్రామ్ తర్వాత, మీరు కొంత సమయం ఆసుపత్రిలో ఉండాల్సి ఉంటుంది. ఏవైనా సమస్యలుంటే మిమ్మల్ని జాగ్రత్తగా ఐ.సి.యూలో బీపీ, పల్స్, ఆక్సిజన్ స్టేటస్ మోనిటర్ చేస్తూ పర్యవేక్షిస్తారు. నరాలకు రంధ్రం పడిన ప్రదేశాలలో ఎలా చూసుకోవాలో కూడా మీకు సూచనలు ఇవ్వబడతాయి.

యాంజియోగ్రామ్ ఫలితాలేంటి?

కొరోనరీ యాంజియోగ్రామ్ ఫలితాలు మీకు కొరోనరీ ఆర్టరీ వ్యాధి (సిఎడి) ఉందో, లేదో చూపుతాయి. మీకు సిఎడి ఉంటే, ఆంజియోగ్రామ్ వల్ల నరాలలో పూడికలు ఉన్న ప్రాంతాలు మరియు వాటి తీవ్రతను చూపుతుంది.

కొరోనరీ ఆర్టరీ వ్యాధికి చికిత్సలు ఏమిటి?

మీకు కొరోనరీ ఆర్టరీ డిసీజ్ ఉన్నట్లు నిర్ధారణ అయితే, మీ వైద్యుడు ఈ క్రింది చికిత్సలలో ఏదైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ చికిత్సలను సిఫారసు చేయవచ్చు..



1. మెడికేషన్: మీ కొలెస్ట్రాల్, రక్తపోటు, హార్ట్ బీట్ రేటును తగ్గించడానికి మరియు రక్త ప్రసరణ పెంచడానికి మందులు సహాయపడతాయి.

2. యాంజియోప్లాస్టీ మరియు స్టెంటింగ్: ఈ ప్రక్రియలో పూడికలు ఉన్న రక్త నాళాల వెడల్పు చేయడానికి ఒక స్టెంట్‌ను అమర్చడం జరుగుతుంది.

3. కొరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్ట్ (సిఎబిజి): ఈ శస్త్రచికిత్సలో అనారోగ్యకరమైన రక్త నాళాలను ఆరోగ్యకరమైన రక్త నాళాలతో బైపాస్ చేయడం జరుగుతుంది.

అరుదుగా వచ్చే సమస్యలు.?

కొరోనరీ యాంజియోగ్రామ్ ప్రమాదాలు సాధారణంగా తక్కువగా ఉంటాయి, ముఖ్యంగా ఈ ప్రక్రియను నైపుణ్యం కలిగిన కార్డియాలజిస్ట్ నిర్వహిస్తారు. ఇది సురక్షితమైన ప్రక్రియ, కానీ కొన్ని సమస్యలను కలిగే అవకాశం ఉంటుంది.

వీటిలో..

1. నరాలకు రంధ్రం పడిన ప్రదేశంలో రక్తస్రావం.
2. కాంట్రాస్ట్ డై లోపల కి పంపించాక అలెర్జీ వచ్చే అవకాశం ఉంటుంది.
3. బీపీలో హెచ్చుతగ్గులు
4. కార్డియాక్ అర్హెత్మియస్ (గుండె కొట్టుకునే వేగంలో మార్పు)
5. అకస్మాత్తుగా గుండెపోటు రావడం
6. స్ట్రోక్
7. కిడ్నీ సమస్య

కొరోనరీ ఆంజియోగ్రామ్ అనేది కొరోనరీ ఆర్టరీ వ్యాధిని నిర్ధారించడానికి ఒక విలువైన రోగనిర్ధారణ ప్రక్రియ. మీరు సిఎడి లక్షణాలను ఎదుర్కొంటుంటే, కొరోనరీ ఆంజియోగ్రామ్ మీకు సరైనదేనా అనే దాని గురించి మీ వైద్యునితో మాట్లాడండి.



డా॥ శ్రీధర్ చివుకుల
MD,DM, INTERVENTIONAL CARDIOLOGIST

గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన

ప్రజాశక్తి - వేటపాలెం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గృహ నిర్మాణ సంస్థ 'మన ఇల్లు మన గౌరవం' గృహ నిర్మాణ లబ్ధిదారుల అవగాహన సదస్సు కొంజేటి నగర్ లే అవుట్ 2 నందు శనివారం నిర్వహించారు. నిర్మాణాలు పూర్తికాని ఇల్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ వాటా లబ్ధిదారులకు సకాలంలో అందుతాయని సూచించారు. పనులు పూర్తి చేసుకోవాలని కోరారు. ఎంపిడిఓ రాజేష్ అధ్యక్షతన హౌసింగ్ ఎఈ సుబ్బారావు మాట్లాడుతూ డిసెంబర్ నెలాఖరు లోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ రాజాదే బోర, ఎఓ విశ్వనాథం, పంచాయతీరాజ్ డిఇ స్వర్ణ శేషయ్య, చల్లారెడ్డిపాలెం పంచాయతీ సెక్రెటరీ కె శివలీల పాల్గొన్నారు.

కొల్లూరు : శాసన సభ్యులు నక్క ఆనందబాబు ఆదేశాల మేరకు స్థానిక ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ నందు మన ఇల్లు మన గౌరవం అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం అధికారంలో ఉన్న 2014 - 2019లో గృహ నిర్మాణం చేసుకొని బిల్లులు రానీ లబ్ధిదారులు గత జగన్ ప్రభుత్వం నిర్వాకం వలన బిల్లులు రాని లబ్ధిదారులు నూతనంగా గృహాలు నిర్మించుకున్న వారు మీకున్న సమస్యలు తెలియజేయాలని కోరారు. మొన్న జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి రాగానే పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దాని ప్రకారం పెండింగ్ బిల్లులు వచ్చే విధంగా చూస్తామని అన్నారు. తహశీల్దారు బి వెంకటేశ్వర్లు, హౌసింగ్ డిఇ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, గృహాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

నిజాంపట్నం : పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య అన్నారు. మండలంలోని అముదాలపల్లి సచివాలయంలో శనివారం నిర్వహించిన మన ఇల్లు - మన గౌరవం సభలో మాట్లాడారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు ఇల్లు లేకుండా ఉండకూడదనే ఆశయంతో ఇల్లు లేని పేదలందరికీ పీఎంఏవై పథకం కింద ఇల్లు నిర్మించుకునేందుకు సహాయం చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.1.80 లక్షలను వారి ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని చెప్పారు. లేకుంటే లబ్ధిదారులకు మంజూరైన ఇళ్లు రద్దు అవుతాయని చెప్పారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సురేష్, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, సర్పంచ్ నర్రా వెంకమ్మ కృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొల్లూరు టిడిపి అధ్యక్షులు ఎం మురళీకృష్ణ

చీరాల : గృహ నిర్మాణ సంస్థ ద్వారా పిఎంఏవై అర్బన్ స్కీంలో మంజూరైన వివిధ లేవుట్లలో నిలిచిన గృహాల లబ్ధిదారులు వెంటనే తమ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఎంపిడిఓ నేతాజీ సూచించారు. మండలంలోని చీరాల నగర్లో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దారు గోపి కృష్ణ, గృహ నిర్మాణ సంస్థ అధికారులు ఎఈ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైసిపి ఇన్‌ఛార్జి అశోక్‌బాబుపై ఫిర్యాదు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు, వైసీపీ ప్రచార కమిటీ కన్వీనర్, భట్టిప్రోలు నివాసి షేక్ సలీమ్ పట్ల వైసీపీ ఇంచార్జి వరికూటి అశోక్ బాబు, అతని అనుచరులు రాత్రి పూట ఫోన్ చేసి అసభ్యకరంగా మాట్లాడుతూ ఇంటి నుండి తాళ్లతో కట్టేసి ఎత్తుకొచ్చేయండి, లేపేస్తా, నీ ఫ్యామిలీని వదిలిపెట్టను అంటూ బెదిరిస్తున్నట్లు పోలీసులకు పిర్యాదు చేశారు. అశోక్ బాబు ఫోన్ ద్వారా తనను దుర్భాషలాడటం బాధాకరమని పేర్కొన్నారు. అశోక్ బాబు నుండి తనకు ప్రాణహాని ఉందని ఆరోపించారు. అశోక్ బాబుతో పాటు మరో ముగ్గురు వ్యక్తులు తనలో దుర్భాషలాడి తనను చంపేస్తామని బెదిరించటంతో భయాందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి తనకు రక్షణ కల్పించాలని కోరారు. ఇదిలా ఉండగా పోలీస్ స్టేషన్ వద్ద ఫిర్యాదుకు వచ్చిన సలీం వైసీపీ నాయకుడు జడ రవీంద్ర స్టేషన్ వద్ద కనిపించగా తమ నాయకుడు వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి మెరుగు నాగార్జునపై నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతావా? పత్రికలో ప్రకటన ఇస్తావా అంటూ నీ అంతు చూస్తానని కులం పేరుతో దూషిస్తూ తనను దుర్భాషలాడాడటూ రవీంద్ర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ రెండు కేసులపై విచారించి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - సంతమాగులూరు

ప్రజాస్వామ్యం సక్రమంగా పనిచేయాలంటే పారదర్శకత, జవాబుదారి విధానం ఉండాలని ఎంపీపీ ఎనుబర్ల ఎలమంద తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాలులో సమాచారహక్కు చట్టంపై ఇన్‌ఛార్జి ఎఒ బి అంజిరెడ్డి నిర్వహించారు. మండల స్థాయి అవగాహన సదస్సులో ఎలమంద మాట్లాడుతూ సమాచారాన్ని పొందే హక్కు ప్రతి ఒక్కరికి కావాలన్నారు. సమాచార చట్టాన్ని ఉపయోగించి ప్రజలు ఏ అధికారి వద్ద నుండైనా తగిన సమాచారాన్ని పొందవచ్చని అన్నారు. మార్టూరు నుండి శిక్షణకువచ్చిన ఈఒపిఆర్డి బి సుబ్బారావు మాట్లాడుతూ ప్రపంచంలో అతి తక్కువ అవినీతి లేని దేశం స్వీడన్ అన్నారు. అక్కడి ప్రభుత్వం ప్రజలు అడిగిన సమాచారాన్ని వెంటనే ఇస్తుందని అన్నారు. 1946లో ఐక్య రాజ్య సమితిలో ఈ చట్టం చేసిందన్నారు. 2005లో పార్లమెంటులో ఈ చట్టానికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేసిందన్నారు. ఈ చట్టాన్ని 31సెక్షన్లుగా 6 చాప్టర్లుగా విభజించారని అన్నారు. సమాచార హక్కు చట్టం ఏర్పాటు, లక్ష్యాలు, విధి విధానాలు వివరించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఎఇఒ ఎం మాధురి, విఎఎలు, ఆదర్శ రైతు పరిటాల నారాయణ పాల్గొన్నారు.

మొక్కలు పెంచడంలో బాధ్యత వహించాలి

ప్రజాశక్తి - చీరాల

పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని వాసవి, వనిత క్లబ్ ప్రతినిధులు అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్ ప్రత్యేక కలెక్షన్ డ్రైవ్ శనివారం నిర్వహించారు. సీడ్ బాల్ ప్రత్యేక కలెక్షన్ డ్రైవ్‌లో విద్యార్థులకు సీడ్ బాల్‌పై అవగాహన కల్పించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, క్లబ్ ప్రతినిధులు సీడ్ బాల్ వలన ప్రయెజనాలు, జీవ వైవిధ్యం సమతుల్యతకు సీడ్ బాల్స్ ద్వారా మొక్కలు పెంచడం, మొక్కల అవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ ఆదేశాల మేరకు అక్టోబర్ 2న 2కోట్ల సీడ్ బాల్ విస్తారంగా పంపిణి చేసేందు సన్నధం చేస్తున్నట్లు తెలిపారు. కార్యదర్శి తూతిక మల్లికార్జున రావు, శ్యాంసుందర్రావు, కూనాల వెంకట సుదర్శన్, ఊటుకూరి బాల వెంకట సత్యనారాయణ, చేబ్రోలు వెంకట సురేష్ బాబు, వైవి సాంబశివరావు, ముప్వల వేణుగోపాల్, ముప్వల శివకుమార్, రీజియన్ సెక్రటరీ చీమకుర్తి జగదీష్, జోన్ వన్ చైర్మన్ బాలాజీ రామకృష్ణరరావు, వాసవి క్లబ్ వనిత క్లబ్ అధ్యక్షురాలు దేవిశెట్టి సుకన్య పాల్గొన్నారు.



వర్క్‌షాపుకు హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు

జెన్ ఎఐపై వర్క్ షాప్

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో జెనరేటివ్ ఎఐపై మూడు రోజుల వర్క్ షాపు శనివారం ముగిసనట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. జెనరేటివ్ ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ అండ్ అప్లికేషన్స్ పై మూడు రోజుల వర్క్ షాపును ఎఐఎంఎల్ విభాగంలో రెండవ, మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు డాటా వ్యాలి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కె జగదీశ్ బాబు తెలిపారు. డాటా వ్యాలికి చెందిన సౌజన్య, జాహ్నవి, చక్రవర్తి బిటెక్, ఎఐఎంఎల్ విద్యార్థులు 140 మంది జెనరేటివ్ ఎఐ ఆధునిక సాఫ్ట్వేర్ అప్లికేషన్‌ను ఎలా ఉపయోగిస్తారో అవగాహన కల్పించారని తెలిపారు. జనరేటివ్ ఎఐ, ఎల్ఎల్ఎం మోడల్స్‌పై అవగాహన కల్పించి వాటిపై ప్రయోగాలను నిర్వహించారని ఎఐఎంఎల్ విభాగాధిపతి సిహెచ్ కిషన్ పేర్కొన్నారు. ఈ వర్క్షాపులో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పిఎస్ నవీన్ కుమార్, సిహెచ్ సురేష్ కుమార్ కన్వీనర్లుగా వ్యవహరించారు.

ఆటలపోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పంగులూరు

నియోజకవర్గ స్థాయి ఆటల పోటీల్లో చందలూరు విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జెడ్‌పి ఉన్నత పాఠశాల పిడి కె ప్రతిమ తెలిపారు. పోటీలు శనివారం సంతమాగులూరు మండలం ఏల్చూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిమ మాట్లాడుతూ అండర్- 14 విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో తమ పాఠశాలకు చెందిన కె సరిత ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అండర్ -14 విభాగంలో యోగ పోటీలో పాఠశాలకు చెందిన ఎన్ శృతి, ఎన్ భవ్యశ్రీ, కె సరిత, ఎం వెంకటేష్, అండర్ -17 విభాగంలో ఎ లిఖిత, ఎన్ సుప్రియ, రత్న కుమారులు విజయం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. అండర్- 17 వాలీబాల్ పోటీలో పాఠశాలకు చెందిన జి మణికంఠ, అండర్ -14 విభాగంలో జి అఖిల్ వెంకటేష్, ఎన్ జోన, ఎన్ ఏపాప్ర విజయం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయాలని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం చందలూరు గిరిజ, ఉపాధ్యాయులు అభినందించారు.

స్వచ్ఛతా హి సేవపై అవగాహన

ప్రజాశక్తి - మేదరమెట్ల

మండలంలోని కోరిసపాడు అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల్లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. హెచ్ఎం ఎన్ సుశీల మాట్లాడుతూ మహాత్మా గాంధీ కేవలం రాజకీయ స్వేచ్ఛను మాత్రమే ఆశించలేదని, పరిశుభ్రతను కూడా ఆయన కాంక్షించినట్లు మనం గమనించవచ్చని అన్నారు. దానిలో భాగమే స్వచ్ఛభారత్ సాధించాలని ఆయన కోరుకున్నారని తెలిపారు. డిబిఆర్సి రీజనల్ కో ఆర్డినేటర్ డి కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2వరకు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ రావూరి అనూష, సిబ్బంది వై సులోచన, కె శాంతి కుమారి ప్రతిజ్ఞను చేశారు.ం

ఎండోమెంట్ ఈఓగా నాగేశ్వరరావు

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక గ్రూపు దేవాదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారిగా దామా నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శనివారం తన కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

గోల్డ్ అప్రయిజర్స్ సమావేశం

ప్రజాశక్తి - ఇంకొల్లు

ప్రకాశం రీజియన్ ఎస్‌బిఐ గోల్డ్ అప్రైజర్ సమావేశం స్థానిక రోటరీ భవనం నందు శనివారం నిర్వహించారు. సమావేశంలో యూనియన్ కార్యదర్శి భార్గవ సాయి యూనియన్ సమస్యలను అధ్యక్షులు కొండలరావు దృష్టికి తీసుకుపోవాలని సభ్యులు కోరారు. యూనియన్ ఐక్యతగా ఉండాలని తెలిపారు. సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తామని అన్నారు. స్థానికంగా నూతన సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. షేక్ గౌస్ లాజన్, జరుగుల సంధ్యారాణి, ఇతర గోల్డ్ అప్రైజర్లు పాల్గొన్నారు.

రేపు ఏచూరి సంతాప సభ

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని గంగవరం మంచాల వెంకటరామయ్య, రంగమ్మ కళ్యాణ మండపంలో ఈ నెల 30న సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహిస్తున్నట్లు సిపిఎం నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు తెలిపారు. సభలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలేటి కృష్ణయ్య ప్రసంగిస్తారని తెలిపారు. రైతు సంఘం జిల్లా నాయకులు, సిఐటియు జిల్లా నాయకులు మాట్లాడుతారని తెలిపారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం

ప్రజాశక్తి -యద్దనపూడి

మండలంలోని సూరవరపుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల (ఎస్‌సి) నందు హెచ్ఎంగా పని చేస్తున్న శారద విద్యార్థులకు కాలీ గ్రఫీ చేతి వ్రాతలో బొబ్బేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులుకు శిక్షణ నిచ్చారు. శిక్షణ కార్యక్రమాన్ని డిప్యూటి డిఇఒ ఎ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి చేతి వ్రాత నేర్చుకోవడం, విద్యాభ్యాసంలో ఒక భాగం అన్నారు. మంచి చేతి వ్రాత వలన విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం శారదను సన్మానించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం బాచిన చలపతి పాల్గొన్నారు.ం

కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలు

ప్రజాశక్తి - పర్చూరు

ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా స్థానిక వైద్యశాలలో కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలను శనివారం వేసినట్లు పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమేష్ తెలిపారు. మనుషులకు పిచ్చి కుక్కలు కరిస్తే కరిచిన ప్రదేశాన్ని వెంటనే శుభ్ర పర్చాలని తెలిపారు. అనంతరం సమీపంలోని వైద్యశాలకు వెళ్ళి చికిత్స చేయించుకోవాలని కోరారు. 3, 7, 14, 28 రోజుల్లో యాంటీ రేబిస్ టీకాలు వేయించాలని తెలిపారు. సహాయ సంచాలకులు డి మాధవి, పర్చూరు, కారంచేడు పశువైద్యశాల వైద్యులు పాల్గొన్నారు.

1న పర్చూరులో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - పర్చూరు

సెప్టెంబర్ 1న స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ శనివారం తెలిపారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 9 గంటలకు శిబిరం ప్రారంభం అవుతుందని తెలిపారు.

విద్యుత్ అంతరాయం తొలగించాలి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని కుంకుపాడు ఉపకేంద్రం నందు మోదేపల్లి విద్యుత్ మీద అంతరాయాలు తగ్గించుకునే చర్యలో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ తీగల సమీపంలోని చిల్ల చెట్లను తొలగించటానికి విద్యుత్ సరఫరా నిలిపివేయాలని విద్యుత్ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రాళ్లపల్లి, మోదేపల్లి, పేరాయిపాలెం, దేనువకొండ గ్రామాల్లో విద్యుత్తు అంతరాయాలు జరుగుతుందని, సహకరించాలని అధికారులు కోరారు.

కవి కోకిల గుర్రం జాషువాకు ఘన నివాళి



జాషువ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు



మేదరమెట్లలో జాషువా జయంతి కార్యక్రమం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాల్లో గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు బుద్ధిష్టు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ తాళ్లూరు బాబురావు సౌజన్యంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కోట అంజమ్మ మాట్లాడుతూ బాలబాలికల చేత గుర్రం జాషువా గేయాలు ఆలపించారు. బాల, బాలికలతో స్కిట్స్ వేయించినట్లు తెలిపారు. విద్యార్థులకు తాళ్లూరు బాబురావు పెద్ద బాల శిక్ష బుక్స్ ప్లస్ పెన్స్ మిఠాయిలు అందజేశారు. కార్యక్రమంలో ఎం శ్రీదేవి, డాక్టర్ యు దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, రోటరీ సెక్రటరీ చండూరి మురళి సుధాకర్ పాల్గొన్నారు. స్థానిక పసుమర్తిపాలెంలోని గుర్రం జాషువా విగ్రహం వద్ద గుర్రం జాషువా సాహిత్య పీఠం తరపున పిసిహెచ్ కోటయ్య, వివిధ సంస్థల బాధ్యులు జాషువాకు నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ యు దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, అన్నమనేని వెంకట్రావు, మన్నం త్రిమూర్తులు, ఎస్ మహమ్మద్ రఫీ, చుండూరు మురళి సుధాకర్ , ఎస్‌కె సయ్యద్, మహమ్మద్, ఎస్‌కె కాలే మస్తాన్ పాల్గొన్నారు.

మేదరమెట్ల : కవి కోకిల, విశ్వ నరుడు, అనగారిన వర్గాల అభివృద్ధికి కవితల రూపంలో పాటుబడిన గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా జాషువా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం ఆంజనేయులు, కెవిపిఎస్ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురాం మాట్లాడుతూ జాషువా జయంతి జరుపుకోవడం అదృష్టం అన్నారు. ఆ రోజుల్లోనే కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన కవితలు, పద్యాలు పాఠకులకు అందించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఆయన గబ్బిలం కోసం వ్రాసిన స్మశాన వాటిక పద్య ఘట్టాలు నేడు హరిచంద్ర నాటకంలో ఎంతో ప్రాచుర్యం వహించాయని అనడంలో సందేహం లేదని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై రవీంద్ర, కళాకారులు జ్యోతి రమేష్ బాబు, జగన్నాథం యోహాన్, కోలా రామకోటయ్య పాల్గొన్నారు.

పర్చూరు : గుర్రం జాషువ నవాయుగ కవి అని శాతవాహన హైస్కూల్ కరస్పాండెంట్ తేళ్ల వెంకట రాము అన్నారు. ఆధునిక తెలుగు కవుల్లో ఆయన ఒకరని తెలిపారు. గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా స్థానిక శాతవాహన హైస్కూల్లో జాషువ చిత్ర పటానికి పూలమాల వేసి శనివారం నివాళులర్పించారు. తన కవిత్వం ద్వారా ఆయన మూఢాచారాలపై తిరగబడి ఛీత్కారాలు పొందిన చోటే సత్కారాలు పొందారని వివరించారు. గబ్బిలం, ఫిరదౌసి, ముంతాజ్ మహల్, కాందసీకుడు, స్వయంవరం, కొత్తలోకం వంటి రచనలు సమాజాన్ని ప్రభావితం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ అనురంజని, హెచ్ఎం కె జాన్ బోస్ పాల్గొన్నారు.

అద్దంకి : గుర్రం జాషువా, భగత్ సింగ్ చిత్రపటాలకు ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. డీఎస్పీ ఇన్చార్జ్ మందా జోసెఫ్ అధ్యక్షత వహించారు. ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ గుర్రం జాషువా తన కవితలు, సాహిత్యం ద్వారా సమాజంలో ఎన్నో రుగ్మతలను పారద్రోలి సమ సమాజ స్థాపనకు పాటుపడ్డాడని అన్నారు. భగత్ సింగ్ మంచి దేశభక్తుడని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో 24ఏళ్లకే ప్రాణాలు అర్పించిన మహా త్యాగి అన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని కోరారు. పులిపాటి హేబేలు, చెన్నుపల్లి నాగేశ్వరరావు, కంచర్ల అంజయ్య, అద్దంకి గ్రంథ పాలకులు సుగుణరావు, మంచు హనుమంతరావు, నక్కా కాంతారావు, వెంకటేష్ పాల్గొన్నారు

రేపల్లె : తెలుగు పద్య కవిత్వంతో సమాజంలోని కుల వ్యవస్థపై పోరాడిన మహాకవి గుర్రం జాషువా అని చందోలు నాగమల్లేశ్వరరావు, గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంత కాలెబ్ రాజు అన్నారు. పట్టణంలోని శ్రీ విశాఖ విశ్వ జూనియర్ కళాశాల్లో శనివారం జరిగిన గుర్రం జాషువా 129 వ జయంతి వేడుకల్లో మాట్లాడారు. జాషువా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మొవ్వ ఉషాద్రిపతి, చందోలు దేవదాస్, జూలకంటి బుజ్జిబాబు, కొత్తపల్లి రమేష్ బాబు పాల్గొన్నారు.

చీరాల : కవి కోవిల గుర్రం జాషువా సేవలు చిరస్మరణీయమని కెవిపిఎస్ నాయకులు అన్నారు. స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో గుర్రం జాషువా 129వ జయంతిని ఎన్జీఓ హోంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు లింగం జయరాజు అధ్యక్షతన మీటింగ్ నిర్వహించారు. నూక తోటి బాబురావు, సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. అంబేద్కర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ చిరంజీవి, జన విజ్ఞాన వేదిక నాయకులు కుర్ర రామారావు, యుటిఎఫ్ నాయకులు కుర్ర శ్రీనివాసరావు, బత్తుల పాపారావు, ఎం వసంతరావు పాల్గొన్నారు. మండలంలోని విజయనగర్ కాలనీలో గుర్రం జాషువా 129వ జయంతిని గ్రామ పెద్దలు, ఉద్యోగులు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహకులు దుడ్డు భాస్కరరావు, తేళ్ల సుబ్బారావు, బుడగుంట్ల లక్ష్మీ నరసయ్య, గొర్రెపాటి రవి, దుడ్డు వందనం, తేళ్ల లక్ష్మీప్రసాద్, దుడ్డు ఏసుపాదం, తేళ్ల లక్ష్మయ్య, చుండూరు వీరయ్య, పసుమర్తి ఋషి కుమార్, నూనె అమ్మయ్య, తేళ్ల మార్క్, బిరుదు సురేష్ కుమార్, దుడ్డు కృపారావు, గొర్రెపాటి వందనం, కొమ్మూరి లైమన్, దుడ్డు కృపారావు, తేళ్ల ఇర్మియ, దుడ్డు బాబురావు, జాంబు, దిలీప్ పాల్గొన్నారు. గుర్రం జాషువ 129వ జయంతి సంధర్భంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో డాక్టర్ బాబూ జగజ్జీవనరావు చైర్ పరిశోధకులు తేళ్ళ రాంబాబు ఆద్వర్యంలో జాషువా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రవరపు సురేష్ మాదిగ, జగజీవన్ పీఠం పరిశోధకులు పాల్గొన్నారు.



జాషువా జయంతి వేడుకల్లో కాలేబ్ రాజు



పర్చూరులో జాషువ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం



సమావేశంలో చీరాల కెవిపిఎస్ అధ్యక్షులు జయరాజు



తిమ్మాయపాలెం పాఠశాల్లో ఎయిడ్స్‌పై అవగాహన

చైతన్యంతో ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన

ప్రజాశక్తి - అద్దంకి

ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ 'మీకు తెలుసా' ఐఈసి హెచ్ఐవి, ఎయిడ్స్‌పై బల్లికురవ మండలంలోని కొప్పెరపాడు, అద్దంకి మండలంలోని తిమ్మాయిపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో శనివారం అవగాహన కల్పించారు. చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం జిల్లా రిసోర్స్ పర్సన్ గాలి స్వరూప్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించిన వివరించారు. స్థానిక లింక్ వర్కర్ అంజలి దేవి మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారి పట్ల ప్రేమతో కలసి మెలసి జీవించాలని సూచించారు. వివక్షతకు గురిచేయకూడదని చెప్పారు. హెచ్ఐవి, ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017, 1097టోల్ ఫ్రీ నెంబరు గురించి తెలిపారు. కలవకూరు గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ స్థానిక వర్కర్ అంజలి దేవి, హెడ్ మాస్టర్, స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

ప్రజాశక్తి- కారంచేడు

రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ పరిధిలో సీఎం చంద్రబాబు నాయుడు నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని, కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు కేటాయిస్తామని ప్రకటించడం పట్ల నూర్‌భాషా సంఘం మండల అధ్యక్షుడు ఫరీద్ హర్షం ప్రకటించారు. సిఎం చంద్రబాబుతో పాటు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రి ఎండి ఫరూక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దూదేకుల కులస్తులకు ఈ కార్పొరేషన్ ద్వారా గౌరవం లభిస్తుందని అన్నారు.



పంగులూరు - ఆరికట్లవారిపాలెం మధ్య రోడ్డుకు పడ్డ గుంత

ప్రమాదకరంగా రోడ్డు మధ్యలో గుంత

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరు - ఆరికట్ల వారిపాలెం గ్రామాల మధ్య తారు రోడ్డుకు గుంట పడటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. మోటార్ సైకిల్‌పై వెళ్లే అనేకమంది తెలియక ఇక్కడ పడిపోతున్నారు. ఈ రోడ్డుకు మూడేళ్ల క్రితం తారు వేశారు. అయితే ఇటీవల కురిసిన వర్షాల వల్ల రోడ్డు మధ్యలో గుంట పడింది. ఈ గుంట వర్షానికి మరింత పెద్దదైంది. దీంతో మోటార్ సైకిల్‌పై వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడాల్సి వస్తుంది. రాత్రిపూట అనేక మంది ఆ గుంట దగ్గర పడిపోతున్నారు. గుంటను గ్రహించేందుకు కొంతమంది ఆ గుంటలో కట్టెపుల నాటి దానికి రంగు కాగితాలు కట్టారు. అయినప్పటికీ కొంత మంది చూడకుండా వచ్చి పడిపోతున్నారు. ఈ రోడ్లో పంగులూరు - ఇంకొల్లు బస్సులతో పాటు లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, కార్లు విపరీతంగా తిరుగుతూ ఉంటాయి. ఆర్అండ్‌బి అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ గుంట పూడ్చి రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.



బాలిక వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

ఇసుకదర్శిలో అధికారుల పరిశీలన

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న బాలిక అనారోగ్యంతో మృతి చెందిన ఘటనపై జిల్లా వైద్య అధికారులు శనివారం విచారణ జరిపారు. రెండు రోజుల క్రిందట ఇసుకదర్శి గ్రామానికి చెందిన ముట్లూరి మేఘన (12) తీవ్రమైన జ్వరంతో బాధపడుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. బాలిక డెంగ్యూ జ్వర లక్షణాలతో మృతి చెందినట్లు కొన్ని పత్రికల్లో కథనాలు వెలువడిన (ప్రజాశక్తి కాదు) నేపథ్యంలో ద్రోణాదుల ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ దియ్యన దివ్య లహరి సమాచారాన్ని ఉన్నతాధికారులకు ఇవ్వడంతో జిల్లా ఇమ్మ్యూనైజషన్ అధికారి టి వెంకటేశ్వర్లు స్థానిక వైద్య సిబ్బందితో బాలిక ఇంటి పరిసరాలను పరిశీలించారు. గతంలో ఉన్న అనారోగ్య కారణాలతోనే బాలిక పరిస్థితి విషమించి మృతి చెందినట్లు గుర్తించారు.

పథకం ప్రకారమే వృద్ధురాలి హత్య

- హత్య చేసి ఆపై పెట్రోల్ పోసి నిప్పంటించి
- నిందితులను అరెస్టు చేసిన వన్ టౌన్ పోలీసులు

ప్రజాశక్తి - చీరాల

ఉచిజలీపేటకు చెందిన వృద్ధురాలు గుర్రప్పడియ విజయలక్ష్మి(72)ని ఆమె ఇంటిలో అద్దెకు ఉంటున్న వ్యక్తులే నమ్మకంగా ఉంటూ హత్యకు పాల్పడ్డ ఘటన పట్టణంలో కలకలం రేపింది. కేవలం డబ్బు కోసమే ఆశ్రయమిచ్చిన అవ్వను పెట్రోల్ పోసి ఇద్దరు యువకులు దారుణంగా హతమార్చారు. స్థానిక ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐ శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆమె కొడుకు, కుమార్తె అమెరికాలో ఉండడంతో ఇంటి వద్ద ఒంటరిగా ఉంటుంది. తన ఖాళీ స్థలాన్ని లీజుగా తీసుకొని కుమార్ తేజ అనే యువకుడు కొంత కాలంగా మార్బుల్ వ్యాపారం చేస్తున్నాడు. వ్యాపారంలో నష్టం రావడం, వ్యసనాలకు బానిసైన కుమార్ తేజ చివరికి భారీగా అప్పులు చేశాడు. యజమానురాలు విజయలక్ష్మిని హతమార్చి ఆమె వద్ద ఉన్న బంగారం, డబ్బుతో తమ అప్పులు తీర్చుకోవచ్చని భావించాడు. కారంచేడుకు చెందిన తన స్నేహితుడు రాము సహాయంతో ఈనెల 15న కూల్ డ్రింక్ లో విషపదార్థం ఇచ్చి పథకం ప్రకారం విజయలక్ష్మిని హతమార్చారు. ఆమె మెడలో బంగారు గొలుసును అమ్ముకొని ఆ డబ్బులతో చుట్టుపక్కల వారికి తెలియకుండా మృతదేహాన్ని కారులో ప్రకాశం జిల్లా దొనకొండ గ్రామ శివారు ముళ్ల పొదల్లోకి తరలించి పెట్రోల్ పోసి తగలపెట్టారు. ఇంట్లో విజయలక్ష్మి కనిపించకపోవటంతో కొడుకు వెంకటరమణ పోలీసులను ఆశ్రయించారు. దింతో కొడుకు పిర్యాదుతో ఈ నెల 19న వన్ టౌన్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఎంతకీ ఆమె ఆచూకీ తలియకపోవడంతో పోలీసులు సమగ్ర విచారణ జరిపారు. సిసి ఫుటేజ్, టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా నిందితులు ఎ1 కుమార్ తేజ, ఎ2 రామును ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న వన్ టౌన్ సిఐ శ్రీనివాసులు

ఈవీఎం గోడౌన్ల పరిశీలన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఈవీఎం యంత్రాల త్రైమాసిక పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి శనివారం పరిశీలించారు. గోదాము వద్ద విధుల్లో ఉన్న పోలీసులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిసికెమెరాలు పనితీరును పరిశీలించి సంబంధిత తనిఖీ దస్త్రంలో ఆయన సంతకం చేశారు. తదుపరి గోదాము తలుపులను పరిశీలించారు. నిబంధనల ప్రకారం గోదాములోని గదులకు సీల్ వేశారా లేదా చూసి పరిశీలించారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి.గ్లోరియా, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉన్నారు.

ప్రభుత్వ ప్రచారం

'ఇది మంచి ప్రభుత్వం' అంటూ పాలకపక్ష నేతలు ప్రచారం మొదలుపెట్టారు. 100 రోజుల్లో ఏం చేశామన్నది ప్రజలకు వివరించే యత్నం చేస్తున్నారు. ఇందుకోసం నియోజకవర్గాల్లో సభలు పెడుతున్నారు. మంత్రులు పాల్గొని ప్రభుత్వం వంద రోజుల్లో ఏం చేసిందో చెబుతున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇక కార్యక్రమం తీరుతెన్ను చూస్తే ప్రభుత్వం వందరోజుల్లో ఏం చేసిందనే ఎజెండా తక్కువగానే ఉంది. ప్రతిపక్ష వైసిపిపై విమర్శలే కీలకంగా కనిపిస్తున్నాయి. తిరుపతి లడ్డూపైనే దుమారం రేగుతోంది. లడ్డులో జంతుకొవ్వులు కలిపారని, ఇందుకు కారణం మాజీ సిఎం జగన్ అంటూ దుమ్మెత్తిపోస్తున్నారు. సభల్లో ఇదొక కీలక ఎజెండాగా మారింది. మరో వైపు దీనిపై సిట్ కూడా వేశారు. ఏం జరిగిందో వాస్తవాలు తెలియకుండానే ముందుగానే పాలకపక్ష నేతలు విమర్శలు తీవ్రం చేశారు. దీనికి కౌంటర్‌గా వైసిపి కూడా ఎదురుదాడి చేస్తోంది. జగన్ తిరుపతి పర్యటన రద్దుచేసుకున్నాక దేవాలయాల్లో పూజలు పేరుతో వైసిపి కూడా కొత్త కార్యక్రమానికి తెరలేపింది. ఇక్కడ లడ్డూ వ్యవహారం కాస్త హిందువుల మనోభావాల వరకూ వెళ్లింది. జనానికి కూడా ఏం జరిగిందనేది చెప్పే యత్నం కన్నా ఏదో అపచారం జరిగిందనే విషయాన్నే చేరవేశారు. సోషల్‌మీడియాలో ఇదొక పెద్ద ఎజెండాగా మారింది. ఎవరిష్టమొచ్చినట్లు వాళ్ల పోస్టులు పెడుతున్నారు. అభ్యుదయవాదులు కూడా తమ వైఖరిని వెల్లడిస్తున్నారు. మతాల పేరుతో చిచ్చులు పెట్టవద్దంటూ హితవు పలుకుతున్నారు. ఏ చిన్న కార్యక్రమం జరిగినా పాలకపక్ష నేతల్లో లడ్డూ వ్యవహారం తప్పకుండా ఉపన్యాసాల్లో వినిపిస్తోంది. రాజకీయ విమర్శలకు ఇదొక అంశంగా మారింది. ఇక వందరోజుల్లో ఏం జరిగిందో జనానికి చెప్పడానికి పెద్దగా విషయాలూ కనిపించడం లేదు. ఎందుకంటే సూపర్‌సిక్స్ పథకాలు ఒక్కటీ అమలులోకి రాలేదు. వాటిని అమలు చేయాలని అన్ని పార్టీలు కోరుతున్నాయి. ఇప్పటివరకూ పెన్షన్ పెంపు, అన్నక్యాంటీన్లు అమలులోకి వచ్చాయి. మరోవైపు కాంగ్రెసు పార్టీ కూడా వందరోజుల్లో ఏమీ జరగలేదంటూ కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టింది. సిపిఎం, ఇతర వామపక్ష పార్టీలు కూడా ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నాయి. వీటిని పక్కదారి పట్టించేందుకే తిరుపతి లడ్డూలో జంతువుల కొవ్వు వ్యవహారం తెరపైకి తెచ్చారనే విమర్శలూ లేకపోలేదు. ఏదేమైనా అన్ని విషయాలూ పక్కకుపోయాయి. జనం సమస్యలూ మరుగునపడ్డాయి. వెలుగొండ నిర్వాసితులకు పరిహారం చర్చలో లేదు. పునరావాసం కోసం నిధులు కనిపించడం లేదు. వ్యాధులు విజృంభించాయి. వాటిని అదుపు చేసే యత్నం కనిపించడం లేదు. మాగాణికి సాగర్ జలాలు ఇవ్వడం లేదు. వాటిపైనా మంత్రులు మౌనం దాల్చారనే చర్చ రైతుల్లో ఉంది. ఇక జిల్లా పునర్విభజన హామీ అమలు కాలేదు. మార్కాపురం జిల్లా ఏర్పాటు, అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ఒంగోలులో కలపాలన్న జనం కోరిక ఇంకా నెరవేరలేదు. సమయం ఉందని చెబుతున్నారు. ఇసుక ఉచితం పేరుకే తప్ప ఆచరణలో లేదు. మద్యం కొత్త పాలసీ వచ్చింది. రూ.99కే క్వార్టర్ బాటిల్ అంటూ కొత్త పాలసీని తెచ్చారు. మద్యం నియంత్రణపై ఊసేలేదు.దీనిపై కసరత్తు చేస్తున్నారు. రేషన్‌బియ్యం దందాలు యథాతదంగా నడుస్తోంది. ఇవన్నీ వంద రోజుల్లో ఘనకార్యాలుగానే చెప్పక తప్పదు.



బదిలీ పర్వం కొనసాగుతోంది. కొన్ని శాఖల్లో బదిలీలు పూర్తయ్యాయి. జిల్లా అధికారుల బదిలీల ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. అయితే పాలకపక్ష ఎమ్మెల్యేలు సూచించిన అధికారులకు పోస్టింగులు రాలేదు. అంతా లోకేష్ టీము నడుపుతోంది. పలురకాల సర్వేలు చేపట్టి గత ప్రభుత్వంలో పనిచేసిన అధికారుల పనితీరు ఆధారంగా పోస్టింగులు వేస్తున్నారు. సిఫార్సులను బుట్టదాఖలు చేశారు. దీంతో పాలకపక్ష నేతల్లో అంతర్మథనం మొదలైంది. లేఖలు ఇచ్చినా ఫలితం లేదు. మంత్రుల పాత్ర కూడా పరిమితంగానే ఉంది. మరోవైపు జడ్పీ బదిలీల్లో రాజకీయ రగడ మొదలైంది. జడ్పీ ఛైర్‌పర్సన్‌కూ, ఎమ్మెల్యేలకూ మధ్య బదిలీల వార్ నడుస్తోంది. రెండు పార్టీల నడుమ రాజకీయ ప్రచ్ఛన్నయుద్ధానికి బదిలీలు తెరలేపాయి. ఏదేమైనా బదిలీల్లో పాలకపక్ష నేతలకు చుక్కెదురైందనే చెప్పక తప్పదు.

బాపట్ల జిల్లాలో భారీ వర్షాలకు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం విడుదలైంది. 44,652 ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. 9 వేల ఎకరాల్లో పండ్లతోటలకూ నష్టం వాటిల్లింది. తుది అంచనాల్లో నష్టం తగ్గించారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాథమికంగా 86 వేల ఎకరాల్లో నష్టం జరిగినట్లు గుర్తించారు. తుది నివేదికల్లోకి వచ్చేసరికి 53 వేల ఎకరాలే తేల్చారు. రైతులకు పరిహారం కింద రూ.57.98 కోట్లు నిధులు విడుదల చేసింది. అయితే గత రబీలో పంటలు దెబ్బతిని నష్టపోయిన జిల్లాలోని రైతులకు మాత్రం ఇంకా పరిహారం రాలేదు. రైతులు సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

వైసిపి కీలక నేతలు జనసేనలో చేరడం రాజకీయంగా కీలక పరిణామం. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు ఆయన అనుచరులు కొందరు జనసేనలో చేరారు. పట్టణానికి చెందిన వ్యాపారవేత్త రవిశంకర్ కూడా జనసేనలో చేరారు. మాజీ మంత్రి బాలినేని జనసేనలో చేరడం ఇక్కడ పాలకపక్షంలో చర్చ మొదలైంది. ఎమ్మెల్యే దామచర్లకు, మాజీ మంత్రి బాలినేని మధ్య ఎలాంటి రాజకీయ వైరం ఉందో చెప్పాల్సిన అవసరం లేదు. మొన్న ఎన్నికల్లో ఇద్దరూ ఎలా తలపడ్డారో చూశాం. వారిద్దరి మధ్య ఎలాంటి పరిస్థితి ఉందో చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఇద్దరూ కూటమిలోనే కొనసాగాల్సిన పరిస్థితి వచ్చింది. ఒకే ఒరలో రెండు కత్తులు ఇమడాలి. అది సాధ్యమా? అంటే సందిగ్ధంగానే ఉంది. ఇప్పటికీ ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తూనే ఉంది. జనసేనలో చేరినా కేసుల నుంచి తప్పించుకోలేరంటూ బాలినేనిని ఉద్దేశించి ఎమ్మెల్యే దామచర్ల చేసిన వ్యాఖ్యలు ఇద్దరి మధ్య భవిష్యత్‌లోనూ ఎలాంటి పరిస్థితి ఉంటుందో విదితం చేశాయని విశ్లేషిస్తున్నారు.

హృదయ శ్రేయస్సుతోనే దీర్ఘాయుష్షు

- ఎస్‌పి ఏఆర్.దామోదర్ - పోలీసు శాఖ, కిమ్స్ ఆధ్వర్యంలో 3కె వాక్ అండ్ రన్ ర్యాలీ



వాక్ అండ్ రన్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్‌పి దామోదర్


మెడికల్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రతి ఒక్కరూ తమ గుండెను ఆరోగ్యంగా ఉంచుకుంటే ఎక్కువ కాలం జీవించవచ్చని ఎస్పీ ఏఆర్ దామోదర్ పేర్కొన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ, కిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో 3కె వాక్ అండ్ రన్ ర్యాలీని జిల్లా ఎస్పీ దామోదర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సాగర్ సెంటర్, కొత్త కూరగాయల మార్కెట్, గాంధీ పార్క్, మంగమూరు జంక్షన్ మీదగా పోలీస్ కళ్యాణ మండపం వరకు నిర్వహించారు. అనంతరం కిమ్స్ హాస్పిటల్స్ సహకారంతో శనివారం జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో పోలీసు సిబ్బంది, హెూమ్ గార్డ్స్, డిపిఓ సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులు, వారి కుటుంబ సభ్యులకు, ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో కార్డియాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, పల్మోనాలజీ, అర్థోపెడిక్, ఎండోక్రైనాలజీ, డెంటల్, ఆప్తమాలజీ, కార్డియో తోరాసిక్ వాస్క్యులర్ సర్జన్, షుగర్ - థైరాయిడ్, జనరల్ సర్జరీ, బిఎండి టెస్ట్, ఈసిజి, జనరల్ మెడిసిన్ వంటి భాగాలకు చెందిన నిపుణులైన డాక్టర్ల బందం 474 మందికి పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందజేశారు. కిమ్స్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరి నాయుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అంకిరెడ్డి మాట్లాడుతూ పోలీస్ గుర్తింపు కార్డుతో హాస్పిటల్ లో ఓపి చూపించుకునే సౌకర్యాన్ని, ల్యాబ్ పరీక్షల పైన 50 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం కిమ్స్ హాస్పిటల్ జిల్లా పోలీస్ శాఖకు బ్లడ్ సెల్ కౌంటర్ మెషీన్‌ను ఉచితంగా అందజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో హాస్పిటల్‌కి సంబంధించి రూమ్స్‌కు ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పిలు యస్.వి.శ్రీధర్‌రావు, కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్‌పి అశోక్‌బాబు, ఎఆర్ డిఎస్‌పి చంద్రశేఖర్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, మెడికల్ సూపరింటెండెంట్ శ్రీహరిరెడ్డి, వైద్యులు లక్ష్మణ్ రెడ్డి, కపిల్ కార్తికేయరెడ్డి, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, డిపిఒ ఏఒ సులోచన, ఆర్‌ఐలు రమేష్ కష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, పోలీస్ సిబ్బంది, కిమ్స్ హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో

నేడు మోడల్ 'టెట్' పరీక్ష

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ), ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో డిఎస్సీ ప్రిపేర్ అయ్యే అభ్యర్థుల కోసం ఆదివారం టెట్ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయా సంఘాల నాయకులు తెలిపారు. టెట్ పరీక్షకు సంబంధించిన వాల్ పోస్టర్లను శనివారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ, యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ రూ.30 ఎంట్రీ ఫీజుతో టెట్ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒంగోలులోని పివిఆర్ బాలికల పాఠశాలతో పాటు జిల్లాలోని దర్శి, పొదిలి, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, శింగరాయకొండ, కంభం మండల కేంద్రాలలో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టెట్‌కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు ఈ పరీక్ష రాయడం వల్ల పరీక్షా పేపర్ విధానం అర్థమవుతోందన్నారు. పరీక్ష నిర్వహించే కేంద్రాల వద్ద ఎంట్రీ ఫీజు చెల్లించి నేరుగా పరీక్షకు హాజరుకావచ్చని తెలిపారు. డిఎస్సీకి ప్రిపేర్ అయ్యే వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాల కోసం యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి ఫోన్ నెంబర్: 9848244962, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కెవి పిచ్చయ్య ఫోన్ నెంబర్: 9705620277, కెఎఫ్ బాబు ఫోన్ నెంబర్: 9490300365 నెంబర్స్‌ని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శులు డి వెంకటరెడ్డి, టి రాజశేఖర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కెవి పిచ్చయ్య, కెఎఫ్ బాబు, యుటిఎఫ్ నాయకులు షేక్ ఖాశిం, మీనిగా శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ నాయకులు కంట వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఒంగోలులోని మంగమూరు రోడ్డు, ఒంగోలు పబ్లిక్ స్కూల్ ప్రాంతం, మర్రిచెట్టు కాలనీ, ప్రగతి నగర్ తదితర ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపేయనున్నట్లు ఒంగోలు టౌన్ డిఇఇ కెవి.పాండురంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయం గమనించాలని కోరారు.

గిరిజనుల

జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా కృషి

అధికారులకు జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగపడేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ అధికారులను ఆదేశించారు. ఒంగోలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా తో కలసి, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. గిరిజనుల అభివృద్ధి కోసం వివిధ శాఖల ద్వారా అమలు జరుగుచున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించి, పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జాటోత్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా లోని పశ్చిమ ప్రాంతంలోని చెంచు గూడెంలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ అర్హత కల్గిన దళిత, గిరిజన కుటుంబాలకు పెన్షన్ మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో పలువురు జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ కమిటీ సభ్యులు, పలువురు గిరిజన ప్రజలు వివిధ సమస్యలను ప్రస్తావించారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణ, జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ డైరెక్టర్ శ్రీ కళ్యాణ్ రెడ్డి, ఏఎస్‌పి నాగేశ్వర రావు, ఒంగోలు ఆర్డీవో జివి సుబ్బా రెడ్డి, ఐటిడిఏ పిఓ సురేష్ కుమార్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జగన్నాథ రావు, సాంఘీక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నక్కలవాసుల సమస్యల పరిష్కారానికి కృషి

నక్కల వాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ నాయక్ పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శనివారం ఒంగోలు నగర పరిధిలోని కొప్పోలు, చింతల గ్రామాల మధ్య ఉన్న నక్కల కాలనీని సందర్శించారు. అక్కడ నివాసం ఉంటున్న నక్కలవాసులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో జివి సుబ్బారెడ్డి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, జిల్లా గిరిజన సంక్షేమాధికారి జగన్నాథరావు పాల్గొన్నారు.

